
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 22 - 12 - 2024

# ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

- కూడేరులో ఘనంగా జగనన్న 52వ జన్మదిన వేడుకలు
- మండల వ్యాప్తంగా వాడ వాడల అంబరాన్ని అంటిన సంబరాలు
- సంక్షేమ సారథి జగనన్న దేశానికి ఆదర్శం

కూడేరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
కూడేరు మండలం మండలం వ్యాప్తంగా అలాగే స్థానిక మండల కేంద్రంలోని మొట్టమొదటిగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు మండల వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, ఎంపీటీసీలు, ప్రెసిడెంట్లు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకకు ఒక అడుగు ముందుకు వేసి గ్రామస్థాయి నుండి మండల వ్యాప్తంగా ప్రతి ఇంటిలోనూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకకు పెద్ద ఎత్తున కేకులు కట్ చేసి ఒక పండుగ వాతావరణం లో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు సామాజిక సేవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రజాసంకల్ప యాత్ర తో ప్రజల కష్టాలు, బాధలను విని ప్రజల సమస్యలు తెలుసుకున్న ఆయన నాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా సంక్షేమ పథకాలతో పరుగులు పెట్టించి దేశానికి ఆదర్శంగా సంక్షేమ సారధిగా నిలిచారు. నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రైతుల కోసం ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్సలతో , పెద్ద ఎత్తున రైతులను ఆదుకోవడం జరిగింది. పేద విద్యార్థుల కోసం ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే విధంగా విద్యా దీవెన పథకం, ఫీజు రియంబర్స్మెంట్, విదేశీ విద్య ను సైతం అందుబాటులోకి తెచ్చి విద్యార్థులను ఆదుకోవడం జరిగింది. అందులో భాగంగా అమ్మ ఒడి విద్య దీవెన, వసతి దీవెనతో విద్యార్థులను ఆదుకోవడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్య శ్రీ పథకంతో పేద ప్రజల ప్రాణాలను కాపాడిన ప్రజల అండగా నిలిచారు. నాడు వైయస్ జగన్ ఆదర్శంగా సంక్షేమ పాలన సాగించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశానికే ఆదర్శంగా నిలిచారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడిగా నాడు ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన మాట తప్పకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రనికి ముఖ్యమంత్రి అయినా తర్వాత వైయస్ జగన్ నూతన సంస్కరణలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర అన్ని వర్గాల, పేద ప్రజలకు అండగా నిలిచారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని సంకల్పంతో ఈ రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుని సమర్థవంతమైన పాలనను అందించి న వైయస్ జగన్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ మరువలేని నాయకుడుగా ముద్ర వేసుకున్నారు. అలాగే వ్యవసాయ రంగం, వైద్యరంగం, విద్యారంగం అన్ని రంగాలల్లోనూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధికి పరుగులు పెట్టించి దేశానికే ఆదర్శంగా నిలిచారు.







ఈ రాష్ట్రాన్ని ఆధునిక సంస్కరణలతో సంక్షేమ పథకాల పేరుతో నిరుపేదలైన ప్రజలకు నేరుగా డిబిటీ ద్వారా ప్రజలును పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగింది. నాడు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో తిరుగులేని ప్రజల నాయకుడుగా నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, జనరల్ సెక్రటరీ తోపుదుర్తి రామాంజినేయులు, మాజీ చైర్మన్ క్రిష్టప్ప, కో అప్షన్ సర్దార్ వలి, ప్రమీలమ్మ, ఎడమల ఈశ్వరయ్య, నరసింహులు, ఎస్టీ సెల్ సెల్ శంకర్ నాయక్, శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ సంగప్ప, శ్రీకాంత్. వేణుగోపాల్ గిరీష్ రెడ్డి, రాజు ,లక్ష్మన్న, శీనా నాయక్ ,గండి సంగప్ప, అంజి శివ ,భజంత్రి లక్ష్మీనారాయణ వైఎస్ఆర్సిపి శ్రేణులు, వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన హృదయ నేత... సంక్షేమ ప్రదాత
- ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.
- ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం
- అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి.





శింగనమల, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.


ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకలను పు-రస్కరించుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదినాన్ని ప్రజలు జరుపుకుంటున్నారన్నారు. జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల మోసపోయారన్నారు.కూటమి ప్రభుత్వం హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. టీడీపీ కి ఓట్లు వేసిన వాళ్ళు చంద్రబాబు నాయుడు మరికొంత ఎక్కువ హామీలు ఇవ్వడంతో ఓటు వేశామని, పింఛన్ల తప్ప ఆరు నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న పింఛన్లని తొలగిస్తూ పేద ప్రజల కడుపు కొడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ... ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రమైన వైయస్సార్ విగ్రహం వద్ద శనివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను మండల కన్వీనర్ పూజారి లక్ష్మీ నరసింహులు, మండల ఎంపీపీ సుబ్బర హేమలత, వైఎస్ఆర్ పార్టీ ముఖ్య నాయకులు, వైఎస్ఆర్ పార్టీ అభిమానులు ఆధ్వర్యంలో కార్యకర్తలు కలిసి ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ సుబ్బర హేమలత , స్థానిక సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి, మండల కన్వీనర్ పూజారి లక్ష్మీనరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ జగన్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చి అన్ని వర్గాలకు న్యాయం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వరలక్ష్మి, మాజీ సర్పంచ్ పార్వతమ్మ, ఉప సర్పంచ్ తైదుల శివారెడ్డి, మండల ఎంపిపి సుబ్బర. హేమలత, మండల కన్వీనర్ పూజారి లక్ష్మీనరసింహులు, వైస్ ఎంపీపీ నీలిమారెడ్డి భర్త అతికి రెడ్డి, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నరసింహారెడ్డి, వేపచెర్ల కృష్ణ నాయక్, తదితరు వైఎస్ఆర్సిపి శ్రేణులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు..

అనంతపురం, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనంతపురం పట్టణము లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏ డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్య వైద్యం వ్యవసాయము ఇలా అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రజలను సంక్షేమ బాటలో మహిళలను సాధికారత దిశగా నడిపించి రైతన్నలను నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని గెలుపోటములతో సంభందం లేకుండా నిత్యం ప్రజా సక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ పామిడి వీర మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..



## వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు

యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
యాడికి మండలం పిన్నేపల్లి రోడ్డులో ఉన్న జగనన్న లేఔట్ లో మరియు పిన్నేపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు కాలనీ వాసుల ఆహ్వానం మేరకు యాడికి వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి వైయస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరియు బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలోనే ఈ కాలనీలో వసతి గృహాలు ఏర్పాటు చేసుకున్నామని, కాలనీలో అనేక సమస్యలను కూడా పరిష్కరించారని తెలుపుతూ, మేము ఎప్పటికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, బొంబాయి రమేష్ కు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు





## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సులు, తహాశీల్దార్ లక్ష్మీ నాయక్

ఆత్మకూరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం సనప గ్రామంలో శనివారం రోజున రెవిన్యూ సదస్సుకు ఆత్మకూరు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా చేయబడుతొందని ప్రజలు రైతులు యొక్క సమస్యలను అర్జీల రూపంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలును ప్రభుత్వం పరిష్కార దిశగా ప్రయత్నిస్తారని మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీ నాయక్, వారి సిబ్బంది. మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, స్థానిక తెదేపా నాయకులు,ప్రజలు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ వివేకానంద హైస్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత మేధావి అయిన రామానుజన్ గురించి విద్యార్థులకు శైలజ వివరిస్తూ రామానుజన్ గారు గణిత శాస్త్రంలో ఎన్నో రకాల గణిత సూత్రాలను కనుగొన్నారని, 1887లో జన్మించిన ఆయన గణితంలో 3900 సమస్యలకు సులభతరమైన పరిష్కారాలను కనుగొన్నారని తెలిపారు, 32 సంవత్సరాల వయసులోనే మరణించడం చాలా దురదృష్టకరమన్నారు, విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచిస్తూ గణిత భావజాలాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు, అనంతరం విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను ప్రదర్శించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రంగారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ప్రతాప్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విశ్వనాథ్ జన్మదిన సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమం నందు మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ 37వ జన్మదినము సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ విశ్వనాథ్ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులు అందరూ విశ్వనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ భార్య శ్రీ వాణి, కుమార్తె రిషిక, కుమారుడు రిహాన్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా సపోస్ క్రిస్మస్ వేడుకలు




యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో శనివారం సపోస్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రిస్మస్ కేక్ కట్ చేసి, యేసు జననం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యేసు క్రీస్తు జననం గురించి విద్యార్థులు చేసిన స్కిట్ అలరించింది. జింగిల్ బెల్స్ పాటకు విద్యార్థులు చేసిన నృత్యాలు అల్లరించాయి. ఈ కార్యక్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ, ఇలాహి, ఉపాధ్యాయులు శశినేత్ర, మహేష్, రాజశేఖర్, రూప, అరుణ, అమృత, కుమారి, తహరున్, కృష్ణవేణి, సుమాంజలి, జ్ఞానేశ్వరీ, ఇమాంబీ తదితరులు పాల్గొన్నారు.

## కోన ఉప్పలపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు



యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఒక అవకాశమని యాడికి మండల తహసిల్దారు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం యాడికి మండల పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని భూమి సమస్యలను తెలియచేయాలని, ఆ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు, భూ సమస్యలపై పలువురు రైతులు వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారికె రామలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మారికె రామాంజనేయులు, రామకృష్ణ, వీఆర్వోలు, సర్వేయర్లు, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



శింగనమల, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి. ఎంపీపీ యోగేశ్వరి. రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్ వి నారాయణ. వేస్ట్ నరసాపురం సర్పంచ్ వెంకట్ రాముడు. సింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ. గురురెడ్డి. లక్ష్మీనారాయణ రెడ్డి. యల్ నాగరాజు. శ్రీకాంత్ రెడ్డి. నాగ వర్ధన్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. చౌరెడ్డి. శివపురం తిరుపతయ్య. వెంకటరమణ. మల్లికార్జున్ రెడ్డి. నవీన్ కుమార్. ముని. ఆలీ భాష. అబ్దుల్లా. శివయ్య. బెస్త ప్రసాద్. సాయి. రాంభూపాల్ రెడ్డి. భాస్కర్. సుధాకర్ రెడ్డి. రమణారెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా జననేత జన్మదిన వేడుకలు..



పామిడి , డిసెంబర్ 21 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పామిడి పట్టణము నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్య వైద్యం వ్యవసాయము ఇలా అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రజలను సంక్షేమ బాటలో మహిళలను సాధికారత దిశగా నడిపించి రైతన్నలను నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని గెలుపోటములతో సంభందం లేకుండా నిత్యం ప్రజా సక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, రామకృష్ణ, సూరి, రజాక్, ఈశ్వర్ రెడ్డి మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

## ప్రజల వద్దకే పాలన జగనన్న పాలన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు..



పామిడి , డిసెంబర్ 21 (అనంత ప్రభ)

సంక్షేమ పథకాల సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పామిడి మండల కేంద్రం వైయస్సార్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నకేశవరెడ్డి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడుతూ ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు, గ్రామ సచివాలయం వ్యవస్థను ప్రారంభించారన్నారు.ఇది అన్ని ప్రభుత్వ శాఖల సేవలు, సంక్షేమ సేవ లను ఒకే చోట అందుబాటులో ఉంచడం ద్వారా పరిపాలనను వికేంద్రీకరించడానికి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన అప్పటి స్థానిక వైసిపి ప్రభుత్వం కల్పించిన సౌకర్యం అన్నారు. భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. సేవలను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను నియమించిందన్నారు. గ్రామాలు స్వయం సమృద్ధి, స్వయంప్రతిపత్తి గల సంస్థలుగా మారడాన్ని ప్రోత్సహించే మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య భావన నుండి ఈ పథకం ప్రేరణ పొందింది కనుక ఇది గాంధీ జయంతి నాడు ప్రారంభించబడిందన్నారు.గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ రాష్ట్రంలో కోవిడ్-19ని ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఏపీలో ఏ టైర్-1 నగరం లేనందున రాష్ట్ర విభజన తర్వాత మాకు తృతీయ సంరక్షణ సౌకర్యాలు లేవు. లోపం ఉన్నప్పటికీ, కోవిడ్ -19 మహమ్మారిని అరికట్టడంలో రాష్ట్రం సహేతుకమైన పని చేసిందని గతంలో జగన్మోహనరెడ్డి నరేంద్రమోదీతో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో అన్నారన్నారు. ఈ కార్యక్రమం


## పోలీస్ అభ్యర్థుల ఫిట్నెస్ పరీక్షల కోసం కోడి సునీల్ కుమార్ సహకారం



యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

పోలీస్ అభ్యర్థుల నియామకల్లో భాగంగా ఈనెల డిసెంబర్ 30 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు జరగనున్నాయని, ఈ ఫిట్నెస్ పరీక్షలకు యాడికి మండల వ్యాప్తంగా దాదాపు 25 మందికి పైగా అభ్యర్థులు ఉన్నారని వారికి ఫిట్నెస్ కు సంబంధించిన ఈవెంట్స్ ను ప్రాక్టీస్ చేసుకోవడానికి సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న యాడికి జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హై జంప్, లాంగ్ జంప్, తదితర ఈవెంట్స్ ప్రాక్టీస్ చేసుకోవడానికి వాటికి కావలసిన ఇసుకను తదితర వాటిని సిద్ధం చేసి వారి సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా సునీల్ కుమార్ త్వరలో జరగబోయే ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షల్లో అభ్యర్థులందరూ ఉత్తీర్ణతను సాధించి యాడికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, కానిస్టేబుల్ అభ్యర్థులు సునీల్ కుమార్ మరియు జనసేన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు

## మడకశిర మండలం బుల్లసముద్రం ఘోర రోడ్డు ప్రమాదం



మడకశిర, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

శనివారం తెల్లవారుజామున ఐదు గంటలకు మడకశిర మండలం బుల్లసముద్రం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొన్న టిటి వాహనం.తిరుమల శ్రీవారిని దర్శించుకుని వస్తున్న గుడిబండ మండలం కే ఎన్ పల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో మడకశిర మండలం బుల్లసముద్రం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. టీటీ వాహనంలో ప్రయాణిస్తున్న తల్లి, కొడుకు మరియు డ్రైవరు మరో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన 10 మందికి తీవ్ర గాయాలు కావడంతో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని హిందూపురం మరియు బెంగళూరు ఆసుపత్రులకు అంబులెన్స్ వాహనాల్లో తరలిస్తున్నారు.

## స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ వేగవంతం



కూడేరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో అంగన్వాడీ స్కూల్ ల లోను, ఎలిమెంటరీ మరియు హైస్కూల్ ల లోను విద్యార్థుల కు హెల్త్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతుంది, ఈ స్క్రీనింగ్ లో విద్యార్థులకు ఎత్తు బరువు తోపాటు రక్త హీనత, చెవి లో చీము కారుట,గొంతు కి సంబంధించిన వ్యాధులు,పచ్చ కామెర్ల వ్యాధి, ఇంకా ఇతర వ్యాధులు చెక్ చేయడం జరిగింది అవసరం అయినా వారికీ చికిత్స ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సూపర్ వైసర్ లు రవీంద్ర, యశోద, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పోతలయ్య స్వామి గుడికి పట్టా చేపించిన పరిటాల సునితమ్మ



ఆత్మకూరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో ఇంచార్జ్ బాలాజీ సహకారంతో సనప గ్రామంలో శ్రీ పోతలయ్య స్వామి గుడికి 39 సెంట్లు భూమి పట్టా సనప గ్రామస్తుల కోరిక మేరకు శ్రీ శ్రీ పోతలయ్య స్వామి గుడికి 39 సెంట్లు భూమి కేటాయించి పట్టా చేయించారు. మండల తాసిల్దార్ లక్ష్మి నాయక్, మరియు ఎంపీడీవో లక్ష్మి నరసింహ స్వామి, ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ శశాంక్ చౌదరి, బి. యాలేరు టీడీపీ నాయకులు ఏడి ఈశ్వరయ్య సనప గ్రామ కమిటీ అధ్యక్షులు,గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## 26 తేదీన 4 తూములు ఎత్తడానికి రైతులు ఆమోదం



శింగనమల, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

శింగనమల శ్రీ రంగరాయల చెరువు ఆయకట్టు రైతులు 16 తేదీన రైతులంతా సమావేశమై 25.తేదీన గంగమ్మ తల్లికి పూజ చేసి రైతుల సమక్షంలో తూములను కదిలించడం జరిగింది. అదేవిధంగా 26 తేదీన అన్ని తూములు అనగా 4 తూములు ఎత్తడానికి ఆయకట్టు ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గార్లదిన్నె సత్యనారాయణ.సభ్యులు రైతులు చర్చించి తూములు ఎత్తడానికి ఆమోదించామన్నారు. అందుకు గాను సింగనమల డిప్యూటీ తాసిల్దార్ ప్రకాష్ రావు వినతిపత్రం అందించి సహకరించాలని ఆయకట్టు రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సింగనమల రంగారాయుల చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ జి.సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎర్రి స్వామి, కమిటీ సభ్యులు రామన్న యాదవ్, సి వెంకటేశు, బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్, మొండెం ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ



శింగనమల, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం, చెన్నంపల్లి గ్రామంలో నూతన వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమంలో అనంతపురం యం.పి. అంబికా లక్ష్మీ నారాయణ కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు, గ్రామస్థులు, కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయపురం లో జననేత జగన్ అన్న పుట్టినరోజు వేడుకలు



కూడేరు, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

కోడేరు మండలం స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామంలో శనివారం రోజున మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలను వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకులు వైఎస్ఆర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొని కేకులు కట్ చేసి పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయల చెరువులో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



యాడికి, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో సర్పంచ్ తలారి అరుణ నాగేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలారి నాగేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, భగవంతుడి దయతో ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలారి శివ తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అయ్యప్ప దేవస్థానానికి రూ 10వేలు విలువచేసే కందిపప్పు వితరణ.



ఉరవకొండ, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

అయ్యప్ప దేవస్థానానికి రూ 10,వేలు విలువచేసే కందిపప్పును కర్ణాటక బళ్ళారి కి చెందిన పార్వతి రోడ్ లైన్ అధినేత భాస్కర్ రెడ్డి తనయులు జి గిరిధర్ రెడ్డి అందజేసినట్లు అయ్యప్ప స్వామి అన్నదాన సేవా సమితి అధ్యక్షులు,సభ్యులు డీఈఈ మీనుగ వెంకటేష్,మాలపాటి బ్రహ్మానాయుడు తెలిపారు. గిరిధర్ రెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం ప్రతి ఏటా వితరణ చేస్తున్నట్లు మాలపాటి బ్రహ్మానాయుడు, డీఈఈ వెంకటేష్ తెలిపారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పెద్ద ఎత్తున తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

శింగనమల, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి. ఎంపీపీ యోగేశ్వరి. రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్ వి నారాయణ. వేస్ట్ నరసాపురం సర్పంచ్ వెంకట్ రాముడు. సింగనమల మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ. గురురెడ్డి. లక్ష్మీనారాయణ రెడ్డి. యల్ నాగరాజు. శ్రీకాంత్ రెడ్డి. నాగ వర్ధన్ రెడ్డి. భాస్కర్ రెడ్డి. చౌరెడ్డి.



శివపురం తిరుపతయ్య. వెంకటరమణ. మల్లికార్జున్ రెడ్డి. నవీన్ కుమార్. ముని. ఆలీ భాష. అబ్దుల్లా. శివయ్య. బెస్త ప్రసాద్. సాయి. రాంభూపాల్ రెడ్డి. భాస్కర్. సుధాకర్ రెడ్డి. రమణారెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 23న అన్నదాత ఆనంద ర్యాలీ

## - గోడపత్రికలు విడుదల చేసిన పట్టణ సీఐ మహానంది

ఉరవకొండ, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

డిసెంబర్ 23 జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా అన్నదాతలకు, వారి కుటుంబ సభ్యులకు సన్మానించి కృతజ్ఞత చెబుదాంరండిఅంటూ జై కిసాన్ సంస్థ పిలుపు నిచ్చింది. ఈమే-రకు అయన గోడపత్రికలు విడుదల చేశారు. పట్టణ సర్కిల్ అధికారి మహానంది చేతుల మీదుగా పత్రిక విడుదల చేశారు.

జైకిసాన్ ఫౌండేషన్ గత ఏడు సంవత్సరాల నుంచి డిసెంబర్ 23 జాతీయ రైతు దినోత్సవం లో భాగంగా పలు రైతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా డిసెంబర్ 23 ఉదయం "అన్నదాత ఆనంద ర్యాలీ"తో ప్రారంభమై ఉరవకొండలో ఉరగాద్రి కళ్యాణమండపంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తారు.గుండెకు , కంటికి మరియు పంటికి వైద్య




శిబిరాలు,అకాల మరణం పొందిన రైతు కుటుంబాలకు జై కిసాన్ వాసట గా నిలుస్తోంది.పలువురికి సన్మానన కార్యక్రమాలు నిర్వహిస్తిన్నట్లు నాగమల్లి ఓబులేశు తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహానికి భక్తుడు వెండి కిరీటం బహుకరణ

ఉరవకొండ, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామికి గార్లదిన్నె మండలం కల్లూరు కు చెందిన గుడిసె రాయలు ఓబయ్య కుటుంబీకులు రూ లక్ష రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని బహుకరించి తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. దేవస్థానంలో లాంచనప్రా-యంగా స్వామివారికి పూజలు చేసి వెండి కిరీటాన్ని అందజేసినట్లు దేవస్థాన ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు.



## ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




ఉరవకొండ, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనువైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గుత్తి లో ఘనంగా నిర్వహించి కేక్ కట్ . దీనికి ముఖ్య అతిథిగా హాజరయిన ఐటీ విభాగంజిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.నాడు నేడు ద్వారా విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.రైతులకోసం అనేక పథకాలు నెలకొల్పి వారి అభివృద్ధి కి తోడ్పాటు అందించారన్నారు.దాదాపు 13 లక్షలకోట్ల రూపాయలు నేరుగా పేదల ఖాతాల్లో వేశారన్నారు.

## రూ1,01,116లు శ్రీ లక్ష్మీనరసింహానికి చెక్కు అందజేత.



ఉరవకొండ, డిసెంబర్ 21 (అనంత ప్రభ)

శ్రీ లక్ష్మీనరసింహస్వామికిశనివారం రూ ఒక లక్ష ఒక వెయ్యి నూటా పదహారు రూపాయలు విలువ చేసే చెక్కును అనంతపురానికి చెందిన భక్తుడు శ్రీ పి. శ్రీరాములు వారి సతీమణి శ్రీమతి జి. మాధురి కుమారుడు శ్రీ రామ శేష సాయి అందజేసినట్లు ఈఓ సాకే రమేష్ బాబు తెలిపారు.నూతన రథ నిర్మాణానికి ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. జనవరి మాసంలో నూతన రథ నిర్మాణాన్ని మొదలు పెడతామని ఈఓ తెలిపారు..







## డయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

డయాబెటిస్ ఉంటే...

మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా డయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %సూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉండటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

## వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉండటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి

అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు

తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



## తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..

ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 – 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..

దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 – 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..

కలబందలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

AP 4PG 22 12 2024 SUNDAY qxp_Layout 1 21-12-2024 10:33 PM Page 4



# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం “ఘిల్లి” అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా “ఒక్కడు” కి రీమేక్ గా “ఘిల్లి”ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడునుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com